ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.04.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్త వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు ఈరోజు తన మధ్యంతర ఉత్తర్వును నిలిపివేసింది.

2. భారత్ - ఫిన్లాండ్ దేశాల మధ్య కృత్రిమ మేధా, సైబర్ భద్రత రంగాలతో సహా ఇతర రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవాలన్న నిబద్దతను ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

3. సింగరేణి కాలరీస్ ఒడిస్సాలో నైనీ బొగ్గు గని తవ్వకం చేపట్టడం ఆ సంస్థ విస్తరణలో ముందడుగని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

4. హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ CSIR పరిశోధనా కేంద్రాలు ఈనెల 22, 23 తేదీల్లో స్టార్టప్ కాన్ క్లేవ్ ను నిర్వహిస్తున్నాయి.

**SC WAQF LAW**

కొత్త వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు ప్రస్తావించిన మూడు అంశాలపై తన వాదనను సిద్దం చేయడానికి కేంద్రం మరికొంత సమయం కోరడంతో సుప్రీంకోర్టు ఈరోజు కొత్త వక్ఫ్ చట్టంపై తన మధ్యంతర ఉత్తర్వును నిలిపివేసింది. దీనిపై కోర్టు రేపు విచారణ జరుపుతుంది. కేంద్రం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను – ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాధన్ తో కూడిన ధర్మాసనం వక్ఫ్ బై యూజర్ ను ఎలా అనుమతించలేదో ప్రశ్నించింది. వక్ఫ్ చట్టాన్ని

సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం భావించింది.

NSD

**MODI - FINLAND PRESIDENT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ – ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ తో ఈరోజు టెలిఫోన్ లో సంభాషించారు. ఉక్రెయిన్ పరిస్థితితో సహా పరస్పరం ఆసక్తి కలిగిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. డిజిటలైజేషన్ తో సహా వివిధ రంగాల్లో రెండు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించారు. క్వాంటమ్, 5జి, 6జి, కృత్రిమ మేధా, సైబర్ భద్రత రంగాలతో సహా ఇతర రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. భారత్ – ఈయు సంబంధాలకు, పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛ, వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించేందుకు తమ దేశం మద్దతిస్తుందని ఫిన్లాండ్ అధ్యక్షుడు పునరుద్ఘాటించారు.

NSD

## RAILWAY-VAISHNAW

మన దేశంలో మొట్ట మొదటి రైలు ప్రయాణం 172వ వార్షికోత్సవాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు గుర్తు చేసుకున్నారు. 1853 ఏప్రిల్ 16న - ప్రారంభ రైలు -బోరి బందర్ నుండి మహారాష్ట్రలోని థానేకు బయలుదేరిన చారిత్రాత్మక క్షణాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియా పోస్ట్ లో భారత రైల్వేల ఆవిర్భావాన్ని గురించి చెబుతూ మంత్రి - దేశ రైల్వే చరిత్రలో ఇదొక గుర్తుండి పోయే రోజుగా దీనిని అభివర్ణించారు. ఈ సందర్భాన్ని ఉత్సవంగా జరుపుకునేందుకు మొదట్లో ఈరోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించారని మంత్రి గుర్తు చేశారు. మొదటి రైలు ప్రయాణం నుండి భారత రైల్వే నిబద్ధతతో దేశానికి తమ సేవలు కొనసాగిస్తోందని మంత్రి తెలిపారు.

NSD

**REV. CJI – GAVAI**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా – తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ పేరును సిఫారసు చేశారు. జస్టిస్ గవాయ్ సుప్రీంకోర్టులో రెండవ అత్యంత సీనియర్ న్యాయమూర్తి. ఆయన పేరును కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు సిఫారసు చేశారు. కాగా, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా పదవి కాలం వచ్చే నెల 13వ తేదితో ముగియనుంది.

**NSD**

**REV INCOME TAX BILL-MEETING**

కొత్త ఆదాయపు పన్ను బిల్లు -2025 పై లోక్‌సభ ఎంపిక సంఘం - న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో సమావేశం నిర్వహిస్తోంది. 31 మంది సభ్యుల బృందానికి - బిజెపి ఎంపి బైజయంత్ పాండా - నేతృత్వం వహిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజున ఈ కమిటీ తన నివేదికను సమర్పిస్తుంది. ఆదాయపు పన్ను బిల్లు 2025 - ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం , సవరించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి భాగంలో లోక్ సభలో ప్రవేశపెట్టారు. తర్వాత ముసాయిదా చట్టాన్ని సభ ఎంపిక సంఘానికి పంపించారు.

NSD

**BREAK**

**ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరి న్ని** updates **కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్"** handle @ air news_hyd **ను ఫాలో అవండి.** AIR News Hyderabad YouTube Channel **ను సబ్ స్క్రైబ్ చేయండి.**

**దుబాయ్**

దుబాయ్ లో ఈనెల 11న జరిగిన దాడిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరణించిన వారు నిర్మల్ జిల్లా సోన్ గ్రామానికి చెందిన ప్రేమ్ సాగర్ , జగిత్యాల జిల్లాకు చెందిన సర్గం శ్రీనివాస్ గా గుర్తించారు. దుబాయ్ లోని ఆల్ కోస్ -2 ప్రాంతంలో వీరిద్దరూ ఒక బేకరీలో పనిచేస్తున్నారు. ప్రేమ్ సాగర్ కి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. దుబాయ్ లో ఉన్న మృతదేహాలు త్వరగా ఇండియా రప్పించేందుకు తగి న చర్యలు తీసుకుంటున్నామని స్థానిక MLA మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్గం శ్రీనివాస్ ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామ నివాసి. ఈ వార్తతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**పీటీసీ, జగిత్యాల/నిర్మల్**

**BHATTI - SINGARENI:**

ఒడిస్సా లోని సింగరేణి బొగ్గు గనుల సంస్థ నైనీ బొగ్గు గని తవ్వకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు హైదరాబాద్ నుంచి దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థలో మొదటి సారిగా ఇతర రాష్ట్రంలో సంస్థ బొగ్గు తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. దీంతో సింగరేణి ప్రపంచ విస్తరణ నూతన శకం ప్రారంభమైందని అన్నారు. ఒడిస్సాలో సింగరేణి బొగ్గు తవ్వకం ప్రారంభించడం యావత్ తెలంగాణకు సంతోషకరమని భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థ విస్తృతమైన విస్తరణలో నైనీ బొగ్గుగని తవ్వకం మొగదటి అడుగని కూడా ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

**PN**

**ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విఫలమైందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాయకత్వంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా తన పార్టీ ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదంటున్నారని తెలిపారు. రైతు బంధు అమలు విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

**పీఎస్**

**IMD WEATHER**

రాజస్థాన్, గుజరాత్‌లలో రాబోయే రెండు రోజుల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రత కూడా క్రమంగా పెరుగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 18వ తేదీ నుండి జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నట్టు సీనియర్ శాస్త్రవేత్త ఆర్‌కె జెనమ్ ఆకాశవాణికి తెలిపారు . బెంగాల్ జార్ఖండ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు.

బైట్ ... ఆర్కే జెనమ్

NSD

**START UP:**

హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ CSIR పరిశోధన కేంద్రాలు ఈనెల 22, 23 తేదీల్లో స్టార్టప్ కాన్‌క్లేవ్ నిర్వహిస్తుంది. భారత రసాయన సాంకేతిక పరిజ్ఞాన సంస్థ IICT, జాతీయ భూ పరిశోధన సంస్థ NGRI, సెల్యులర్ మాలిక్యులర్ బయాలజీ సంస్థ CCMB సహకారంతో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా CSIR, IICT డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఈ మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ... ఈ సదస్సును కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభిస్తారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తదితర ప్రముఖులు హాజరవుతారని చెప్పారు.

**సౌండ్ బైట్ ... శ్రీనివాస రెడ్డి**

ఈ సందర్భంగా NGRI డైరెక్టర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ... ఈ అంకుర పరిశ్రమలు ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు, ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు దోహదపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించే ఒక ప్రదర్శనలో 70 అంకుర పరిశ్రమలు పాల్గొంటాయి. చాలా వరకు అంకుర పరిశ్రమలు జీవ శాస్త్రాలు, రసాయన సాంకేతిక పరిజ్ఞానం, జీవ ప్లాస్టిక్ కు సంబంధించినవని CCMB డైరెక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.

**సౌండ్ బైట్ ... వినయ్ కుమార్**

**MSL**

## IPL

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ జట్టు తో  ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా      నిన్న రాత్రి చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పై 16 పరుగుల తేడాతో విజయం సాధించింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి    రేపు ఉదయం 7 గంటల 05   నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SANJIO                EP-II                16-04-2025**

**SC WAQF LAW**

The Supreme Court today held back its interim order on the new Waqf law after the Centre asked for more time to prepare its argument on the three points raised by the apex court. The Apex Court will now hear the

matter tomorrow. A Bench of Chief Justice Sanjiv Khanna and Justices Sanjay Kumar and K.V. Viswanathan asked Solicitor General Tushar Mehta, appearing for the Centre, on how “waqf by user” can be disallowed as many will not have requisite documents to get such waqfs registered.

The three-judge bench considered passing an interim order on the petitions challenging the new Waqf Act. The bench raised three key points. It said, the properties declared by Courts as Waqf should not be de-notified, whether they are by "waqf-by-user" or "waqf by deed", while the Court is hearing the challenge to the Waqf Amendment Act 2025. The Court further said it will order that provision of the Amendment Act, as per which a Waqf property will not be treated as a Waqf while the Collector is conducting inquiry whether the property is a Government land, will not be given effect to. The Court also said it will order that all Members of the Waqf Boards and Central Waqf Council must be Muslims, except the ex-officio members.

However, the interim order which the court suggested did not pass today. The Court finally decided that arguments will continue tomorrow. CJI Khanna at the end of the hearing expressed concern over the violence that has broken out in West Bengal against the amendments to Waqf Act.

**<<<>>> SANJIO/NET/1747**

**SWATI DP-I 16.04.25**

**RAILWAY-VAISHNAW**

Railways Minister Ashwini Vaishnaw today commemorated the 172nd anniversary of India’s first train journey, recalling the historic moment when the inaugural train departed from Bori Bunder to Thane in Maharashtra on 16th of April in 1853. In a social media post, the Minister described it as a landmark day in the nation's history, marking the birth of Indian Railways. He said, the day was declared a public holiday to celebrate the occasion. Recounting the details of that iconic journey, Mr Vaishnaw shared that the train consisted of 14 coaches carrying 400 invited passengers. The train was hauled by three engines named Sindh, Sultan, and Saheb, and covered a distance of 34 kilometers in 1 hour and 15 minutes. Highlighting the legacy of the railways, the Minister remarked that since that first journey, Indian Railways has remained steadfast in its commitment to serve the country. <><><>

**AMAN/1301**

**SWATI DP-I 16.04.25**